క్లుప్తంగా

ఓటుహక్కుపై అవగాహన కల్పించాలి



ముగ్గులను పరిశీలిస్తున్న అధికారులు

పెన్‌పహాడ్ : ప్రతిఒక్కరికీ ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని తహసీల్దారు మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఓటు హక్కు అవగాహనపై నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన పరిశీలించి మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ అజయ్, మహిళలు పాల్గొన్నారు.

బీటీ రోడ్లుగా మార్చాలని వినతి

అర్వపల్లి : మండల పరిధిలోని బొల్లంపల్లి, వేల్పుచెర్ల గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్లను అధికారులు వెంటనే బీటీరోడ్లుగా మార్చాలని ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీర పాపయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆ రెండు గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బొల్లంపల్లి రోడ్డు బీటీకి ఇప్పటికే నిధులు మంజూరైనందున అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ గ్రామ కమిటీ ఎన్నిక



పోలెపల్లి సందీప్ అధ్యక్షుడు

మద్దిరాల : మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఎన్‌ఎస్‌యూఐ గ్రామ నూతన కమిటీని ఆ సంఘం మండల అధ్యక్షుడు కూజ ఎల్లేష్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. గ్రామ నూతన అధ్యక్షుడిగా పోలెపల్లి సందీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సైనికుడిలా పనిచేస్తానని, తనపై నమ్మకంతో ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌కు, పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, గ్రామశాఖ అధ్యక్షుడు రేట్నేని వినోద్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు హమీద్, మోడెం స్వామి, సాయి, సంపత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధనియాకుల లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందింది. దీంతో బీజేపీ జిల్లా నాయకుడు సంకినేని అరుణ్‌రావు గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి కార్తీక్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి మధు, నారబోయిన అప్పయ్య, జిల్లా నాయకులు సంధ్యాల సైదులు, గట్ల ఉమేష్, మీరు అక్బర్, ఆరూరి శివ, తుమ్మలపల్లి భాస్కరాచారి, బిట్టు నాగరాజు, గుడిసె వెంకన్న, కొప్పుల క్రాంతిరెడ్డి, షేక్ సలీంపాషా, బూర లక్ష్మణ్‌గౌడ్, జోగం సాయి, బొమ్మెర నరేష్‌గౌడ్, హరికష్ణ, కరుణాకర్, గణేష్ ఉన్నారు.

2023 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం 2018నుంచి 2023 వరకు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ కాకపోవడంతో అనేక మంది రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పంట నష్టపరిహారం అందజేయాలని కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు రాములు, నర్సయ్య, భిక్షం, మహేందర్, పుల్లయ్య, నాగమ్మ, పద్మ, స్వరూప, రాములమ్మ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన పల్లె యాకమల్లుకు మంజూరైన సీఎం సహాయ నిధి రూ.42వేల చెక్కును గురువారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నల్లగొండలోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి పథకం పేదలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు కడారి స్టాలిన్ తదితరులు ఉన్నారు.

వేతనాలు అందక ఇబ్బందులు

- నెలనెలా జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం
- ఆరు నెలల వేతనాలు పెండింగ్‌లోనే..
- ఇబ్బందులు పడుతున్న వీఓఏలు



నూతనకల్‌లో సమావేశం నిర్వహిస్తున్న వీఓఏలు (ఫైల్)

నూతనకల్ : వీఓఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్)లకు ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేతనాలు నెల నెలా ఇవ్వకుంటే కుటుంబాలు గడిచేది ఏలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభంలో బుక్ కీపర్‌గా ఉన్న వీఓఏల విధులను ప్రస్తుతం మండల స్థాయి రికార్డులు చేసే స్థాయికి పెంచారు. మహిళా సమైఖ్యలకు రుణాలు ఇప్పించడంలో, రికవరీ చేయడంలో వీఓఏలదే ప్రధాన భూమిక. కానీ వారికి నెల నెలా జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఏదో నామమాత్రంగా జీతాలు పెంచి చేతులు దులుపుకుందని పలువురు అంటున్నారు. మండలంలో 718 సమభావన సంఘాలు ఉండగా ఇందులో 70,182మంది సభ్యులుగా ఉన్నారు. 25 సంఘ బంధాలు పనిచేస్తుండగా మండలంలో 25మంది వీఓఏలు విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కొక్కరు 25 నుంచి 30 సంఘాల లావాదేవీలు చూస్తుంటారు. ప్రతి సంవత్సరం లక్ష్యానికి అనుగుణంగా రుణాలను ఇప్పించి వాటిని రికవరీ చేయడం కోసం సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తుంటారు. గతంలో వీరిని పార్ట్‌టైమ్ సేవలకు వినియోగించుకున్న ప్రభుత్వం క్రమంగా పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం వల్ల వీఓఏలు చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకురావాల్సి వస్తోంది. ప్రభుత్వ పథకాల పంపిణీ, రాజకీయ నాయకుల సమావేశాలకు మహిళా సంఘాలను తరలించడంలో వీరి పాత్ర ప్రధానమైంది.

చాలీచాలని వేతనాలు..

చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్న వీఓఏలకు ప్రభుత్వం ప్రతి నెలా సకాలంలో వేతనాలు అందించకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస వేతన చట్ట ప్రకారం నెలకు రూ.15వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ వీఓఏలు నిరవధిక సమ్మె నిర్వహించారు. అయినా ప్రభుత్వం కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా నామమాత్రంగా జీతాలు పెంచడం విడ్డూరంగా ఉందని వీఓఏలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీఓఏలకు ప్రతి నెలా వేతనాలు అందించడంతో పాటు కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ. 15వేలు చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఆరు నెలలుగా వేతనాలు లేవు



ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. తక్కువ జీతమైనా సకాలంలో అందడం లేదు. వేతనాలు అందకపోవడంతో కుటుంబ ఖర్చులు వెళ్లని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి.

– భాగ్యలక్ష్మి, వీఓఏ, నూతనకల్

నిధులు మంజూరు కాగానే వేతనాలు అందిస్తాం



ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే వీఓఏలకు వేతనాలు అందిస్తాం. నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ నుంచి పెంచిన వేతనంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలను త్వరలోనే చెల్లిస్తాం.

– లక్ష్మీనారాయణ, జిల్లా ప్రాజెక్టు మేనేజర్

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో నేడు (శుక్రవారం) నిర్వహించే సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లు నాగార్జునరెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు పేర్ల నాగయ్య పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సదస్సుకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వరరావు తదితరులు హాజరవుతున్నారని వెల్లడించారు. సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకటరెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, వివిధ సంఘాల నాయకులు నాగిరెడ్డి శేఖర్‌రెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, బొళ్ల నాగేందర్‌రెడ్డి, నారాయణ, వీరారెడ్డి, కుసుకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవలందించడమే ఫౌండేషన్ లక్ష్యం



ఎన్నికైన వారికి కండువాలు కప్పుతున్న సైదులు

అర్వపల్లి : ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలకు సేవలందించడమే ఆరాధ్య ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ మండల అధ్యక్షుడు బైరబోయిన సైదులు అన్నారు. మండల పరిధిలోని నాన్యతండా, మగ్రిబాయి తండాలలో గురువారం ఆరాధ్య ఫౌండేషన్ నూతన కమిటీలను నియమించారు. ఆయా తండాల అధ్యక్షులుగా రత్నానాయక్, ప్రవీణ్‌నాయక్‌తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్‌రాజ్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సేవలందిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమాల్లో ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జైపాల్‌నాయక్, ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్, సైదులు, సురేష్ పాల్గొన్నారు.

సమాజ సేవలో వాసవీ క్లబ్ ముందంజ



తుంగతుర్తిలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

తుంగతుర్తి : సమాజ సేవలో వాసవీ క్లబ్ ముందంజలో ఉంటుందని వాసవీ క్లబ్ గవర్నర్, సిల్వర్‌స్టార్ కేసీజీఎఫ్ వంగవీటి గురుమూర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్‌కు నాలుగు సిమెంట్ బెంచీలు బహూకరించి మాట్లాడారు. వాసవీ క్లబ్ పేదలకు సహాయ సహకారాలు అందించడంలో దేశ వ్యాప్తంగా ముందంజలో ఉందన్నారు. అనంతరం వాసవీ, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో 11మంది గర్భిణులకు సీమంతం కార్యక్రమం, తుంగతుర్తి శివారులో ఉన్న సాయిబాబా ఆలయంలో గోసేవ కార్యక్రమం, వెంపటి ప్రాథమిక పాఠశాలకు వాటర్ ట్యాంక్ బహూకరణ, స్థానిక ఉన్నత పాఠశాలలో నోట్‌పుస్తకాల పంపిణీ, ఇద్దరికి కుట్టుమిషన్ల పంపిణీ, రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయానికి రూ.15వేల విలువగల సామగ్రిని అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు శ్రీలక్ష్మి, సతీష్, గుండా శ్రీధర్, కలకోట లక్ష్మయ్య, వాసవీ, వనితాక్లబ్‌ల అధ్యక్షులు బండారు వినయ్–వీణ, దయాకర్, ఓరుగంటి సత్యనారాయణ, అంతయ్య, ఈగ లక్ష్మయ్య, నాగన్న, శ్రీనివాస్, బార్‌అసోసియేషన్ సభ్యులు అన్నెపర్తి జ్ఞానసుందర్, కుమారస్వామి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

రజకుల అభివృద్ధికి పాటుపడాలి



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు

సూర్యాపేటటౌన్ : రజక కులానికి చెందిన ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందించి తమ కుల అభివృద్ధికి పాటుపడాలని తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అక్కినపల్లి పున్నయ్య అన్నారు. గురువారం పట్టణంలో తెలంగాణ రజక ఉద్యోగ సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న రజక కుల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. రజక కులస్తులందరూ ఒకే వేదిక మీదకు రావడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను, వారి సేవలను గుర్తించి సంఘం తరుపున సన్మానించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. సన్మానం పొందిన వారిలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు దామర శ్రీనివాస్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు రాచకొండ శైలజ, రాచూరి కృష్ణ, నిమ్మల నిర్మల, పొదిల కవిత, వజ్రాణపు వరప్రసాద్ ఉన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రజక ఉద్యోగ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పోనుగోటి కోటయ్య, లింగంపల్లి భద్రయ్య, డి.గోపాల్, మాచర్ల అచ్చయ్య, రాచకొండ నాగయ్య, పొన్నాల నరసయ్య, యాదగిరి, ఆంజనేయులు, శ్రీనివాస్, సైదులు, రమణ, సునీత, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయం



రుణమాఫీ పత్రాన్ని అందజేస్తున్న చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి

అర్వపల్లి : రైతు సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి అన్నారు. అర్వపల్లిలోని పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం రైతులకు రుణమాఫీ పత్రాలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ పరిధిలో సుమారు 300మంది రైతులకు సుమారు రూ.1.20కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. దీంతో వివిధ గ్రామాల రైతులకు రుణమాఫీ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఈఓ మేడెబోయిన రామస్వామి, రైతులు గంగదరి శ్రీనివాస్, పొట్టిపాక సైదులు, ఓర్సు వెంకన్న, మురళి, కుక్కడపు సైదులు, రేఖల సైదులు, పి.లింగయ్య, వీరేష్ సిబ్బంది శ్రీకాంత్, మహేందర్, సైదులు, శ్రీను పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ పద్మ తదితరులు

తుంగతుర్తి : మండలంలోని వెంపటి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు గురువారం స్థానిక సర్పంచ్ అబ్బగాని పద్మసత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు యువజన సంఘం కృషి చేయడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, నాయకులు వెంకన్న, నవీన్, నాగయ్య, హరీష్, చరణ్, అంబేద్కర్, ఎల్లయ్య, సుధాకర్, పరశురాములు, వీరయ్య, మురళి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నాగారం : బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న వైస్ ఎంపీపీ మణిమాల

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన పడిశాల అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల గురువారం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు ఇద్దయ్య, సతీష్, వీరయ్య, సంధ్య, నాయకులు పడిశాల లింగయ్య, బెల్లి సైదులు, తుక్కాని సోమేష్‌రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని పెద్ద నెమిల గ్రామానికి చెందిన కోలాట బృందానికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రూ.30వేల ఆర్థికసాయాన్ని అందించినట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య తెలిపారు. కోలాట బృంద సభ్యుల చీరల కొనుగోలుకు ఈ నగదు అందజేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, బత్తుల సాయిల్ గౌడ్, ఎంపీటీసీ జానకమ్మ, సోమిరెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



భానుపురి (సూర్యాపేట) : శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు, పాల్గొన్న నిర్వాహకులు



శ్రీకృష్ణుడి వేషధారణలో విహాన్, తుంగతుర్తి



వేషధారణలో శరణ్య - రిశిక, నాగారం



గోపిక వేషధారణలో చిన్నారి, సూర్యాపేట



కృష్ణుడి వేషధారణలో ఆరుష్‌విహాన్, అర్వపల్లి

అర్వపల్లి : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని కొమ్మాలలో గల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీరుక్మిణిసత్యభామ సమేత వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు జరిపి ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవాలయాలలో వేడుకలను జరిపారు. కాగా అర్వపల్లిలో పలువురి ఇళ్లలో తల్లిదండ్రులు తమ పిల్లలను కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలంకరించారు. కార్యక్రమంలో అర్చకులు దరూరి వెంకటాచార్యులు, రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చిన్నారులు, విద్యార్థులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలగోకులం

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గురువారం బాలగోకులం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బాల బాలికలు గోపిక, శ్రీకృష్ణుడి వేషధారణలో తరలివచ్చి అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దరూరి శ్రీనాథాచార్యులు, మహేశ్వరం రవిచంద్ర, కార్యక్రమ సంయోజకులు నాగవెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరిలో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో యువకులు తరలివచ్చి ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చిన్నారులు శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. అదేవిధంగా సాయంత్రం ఆయా గ్రామాల్లో ఉట్టు కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ఉట్లు కొడుతున్న యువకులు

బీసీ సింహగర్జన సభ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ గ్రౌండ్‌లో ఈనెల 10న నిర్వహించే బీసీ సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ అన్నారు. గురువారం పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జనాభాలో 60శాతం ఉన్న బీసీలకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 60సీట్లు ఇచ్చి బీసీ డిక్లరేషన్ ప్రకటించాలన్నారు. అదేవిధంగా బీసీ ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు పథకాలను ఆశచూపి ఓట్లు వేయించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. బీసీలకు సముచిత స్థానం ఇచ్చిన రాజకీయ పార్టీలకే తమ మద్దతు ఉంటుందన్నారు. బీసీ ప్రజలంతా ఆలోచన చేసి స్వచ్ఛందంగా బహిరంగ సభకు రావాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణగౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్‌నాయుడు, ముద్ద భిక్షపతియాదవ్, నియోజకవర్గం అధ్యక్షుడు మట్టా రమేష్‌యాదవ్, పద్మశాలీ సంఘం పట్టణ కార్యదర్శి యలగందుల సుదర్శన్, దాసరి వెంకన్న యాదవ్, ఉప్పు శ్రీనివాస్, బోరా రమేష్‌యాదవ్, దొడ్డ ఈశ్వరయ్య, బంటు నాగేందర్, తన్నీరు వాసుదేవ్, పగిళ్ల వెంకన్న, తండు కృష్ణ పాల్గొన్నారు.

వారోత్సవాలను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

తిరుమలగిరి (తుంగతుర్తి) : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 11నుంచి 17వతేదీ వరకు నిర్వహించే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్లంల యాదగిరి కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి 10లక్షల ఎకరాల భూమిని భూస్వాములు, దేశ్‌ముఖ్‌లతో పోరాడి పేద ప్రజలకు పార్టీ ఆధ్వర్యంలో పంచినట్లు తెలిపారు. అమరులైన 4500అమరవీరుల స్మారకార్థం ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట కనుకు అశోక్, శ్రీకాంత్, ఎండీ.ఎక్బాల్, మల్లయ్య, ఫయాజ్, సత్తయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

ఇన్సూరెన్స్ పత్రాలు పంపిణీ



మృతుడి కుటుంబానికి ఇన్సూరెన్స్ పత్రాలు అందజేస్తున్న నాయకులు

నాగారం : మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ శీలం శ్రీను ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇంటి గోడ కూలి మృతి చెందాడు. దీంతో బీఆర్‌ఎస్‌కేవీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డ్రైవర్ ప్రమాద బీమా రూ.5లక్షల ఇన్సూరెన్స్ పత్రాలను గురువారం నామినికి అందజేశారు. అనంతరం బీఆర్‌ఎస్‌కేవీ నియోజకవర్గ బాధ్యుడు గౌడిచెర్ల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ.. డ్రైవర్ ప్రమాదబీమా రూ.5లక్షలను త్వరలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ల సహకారంతో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, చిప్పలపల్లి సోమయ్య, కూరం వెంకన్న, కన్నబోయిన భద్రయ్య, ఎల్క సైదులు, అనంతుల సత్తయ్య, అరుణ్, సోమేశ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో అందుబాటులో యూరియా

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతులకు అందుబాటులో యూరియా ఉందని ఆ సంఘం చైర్మన్ మారిపెద్ది మంగమ్మ, సీఈఓ ఊర సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సంఘంలో 300బస్తాల యూరియా ఉందని కావాల్సిన రైతులు తీసుకెళ్లాలని సూచించారు. బస్తా ధర రూ.266ఉంటుందని తెలిపారు.

తిమ్మాపురంలో పశువైద్య శిబిరం



గేదెలకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 110పశువులకు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్, వీఎల్‌ఓ కేఎస్‌ఎస్.పద్మ, వ్యాక్సినేటర్ యాకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

భానుపురి (సూర్యాపేట) : ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ తూరుగంటి అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 18నుంచి 22వ తేదీ వరకు అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టల మల్లేష్ మాదిగ, జిల్లాకో కన్వీనర్ ములకలపల్లి రవి, నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, బోడ శ్రీరాములు, సావిత్ర, వెంకన్న, నవీన్, మేడి కృష్ణ, విజయ్, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.